జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

సోమ వారం

18.04.2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-54

పేజీలు - 4 వెల రూ. 5

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

aksharavelugudaily@gmail.com

8985893382

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# పరువు హత్య

## కులాంతర వివాహమే అసలు కారణం



- యాదాద్రి భువనగిరి జిల్లాలో పరువు హత్య?
- భార్గవి తండ్రి వెంకటేశ్వర్లు ఇష్టానికి వ్యతిరేకంగా కులాంతర వివాహం
- రామక్రిష్ణ మర్డర్‌కు సుపారీ గ్యాంగ్ లతీఫ్‌తో రూ.10లక్షలకు బేరం
- కనిపించకుండాపోయిన మాజీ హెూంగార్డు సిద్దిపేటలో శవంగా..
- హత్య కేసులో 10 మంది అరెస్ట్
- రేపు అంత్యక్రియలు!

### కూతురిని తనకు కాకుండా చేశాడని..

రామకృష్ణ భార్య భార్గవి తండ్రి పల్లెపాటి వెంకటేశ్ ఓ వీఆర్వో.. ప్రస్తుతం యాదగిరిగుట్ట పట్టణంలోనే ఉంటున్నాడు. వెంకటేశ్ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి.. కాగా రామకృష్ణ గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి.. అయితే తన కూతురుని ప్రేమ పెళ్లి చేసుకొని తనకు కాకుండా చేశాడని రామకృష్ణపై వెంకటేశ్ పగ పెంచుకున్నాడు.. ఈ నేపథ్యంలోనే పలుమార్లు అల్లుడు కూతురిపై దాడులకు కూడా తెగబడినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే రామకృష్ణను అంతమొందించేందుకు మామ వెంకటేశ్.. లతీఫ్ అనే రౌడీషీటర్ ఎంగేజ్ చేశాడు.

**"యాదాద్రి భువనగిరి జిల్లాలో పరువు హత్య చోటుచేసుకుంది. సూర్యాపేటలో చోటుచేసుకున్న ప్రణయ్-అమృత ఉదంతాన్ని ఈ ఘటన తలపిస్తోంది. అదృశ్యమైన మాజీ హెూంగార్డు రామకృష్ణ మృతదేహం లభ్యమైంది. గత రెండ్రోజుల క్రితం రామకృష్ణ కనిపించకుండా పోయినట్లు అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలోనే రామకృష్ణ మృతదేహాన్ని పోలీసులు సిద్దిపేట వద్ద గుర్తించారు. రామకృష్ణ మామనే కిడ్నాప్ చేసి హత్య చేయించినట్లుగా మొదట్లో పోలీసులు అనుమానించారు. అతడితోపాటు చాలా మంది హస్తం ఉందని తేలిపోయింది. రామకృష్ణను కావాలనే కిడ్నాప్ చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. ఎంతో తెలివిగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నిమిత్తం రామకృష్ణను బయటకు తీసుకెళ్లి మట్టుబెట్టారు. వివరాల్లోకి వెళ్తే.. వలిగొండ మండలంలోని లింగరాజు పల్లికి చెందిన రామకృష్ణ గౌడ్ ఓ మాజీ హెూంగార్డ్. ఇతను హెూంగార్డుగా పని చేసే సమయంలో యాదగిరిగుట్టకు చెందిన భార్గవి అనే యువతిని 2020 ఆగస్టు 16వ తేదీన ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొన్ని రోజుల పాటు లింగరాజు పల్లిలో ఈ దంపతులు జీవనం కొనసాగించారు. అనంతరం భార్గవి గర్భవతి కావడంతో భువనగిరి పట్టణంలో నివాసముంటున్నారు. 6 నెలల కిందే వీరికి ఒక పాప కూడా జన్మించింది. అయితే రామకృష్ణ గౌడ్ తుర్కపల్లిలో గుప్త నిధుల తవ్వకాల కేసులో సస్పెండ్ అయ్యాడు.**

### నా తండ్రిపై అనుమానం రాలేదు

ప్రేమ వివాహం చేసుకున్నందుకు తన భర్తను కన్నతండ్రే చంపేయడంపై మృతుడి భార్య భార్గవి ఆవేదన వ్యక్తం చేస్తోంది. తన తండ్రి వెంకటేశ్ ఇంత దారుణానికి ఒడిగడతాడని అస్సలు ఊహించలేదని చెబుతోంది. రామకృష్ణ, నేను ఇంటర్ నుంచే ప్రేమించుకుంటున్నాం. పెళ్లికి మా ఇంట్లో ఒప్పుకోకపోవడంతో బయటికి వచ్చేసి పెళ్లి చేసుకున్నాం. గతంలో మమ్మల్ని సూర్యాపేటలో కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. రెండు రోజుల క్రితం నుంచి రామకృష్ణ కనిపించకుండా పోతే నా తండ్రిపై అనుమానం రాలేదు. లతీఫ్ అనే వ్యక్తి ఏదో పని నిమిత్తం తీసుకుపోయాడు అనుకున్నాను తప్ప ఇదంతా నా తండ్రి కుట్ర అని గ్రహించలేకపోయాను. నా భర్తని ఇంటి నుంచి తీసుకెళ్లిన మారుతీరావుకి తర్వాత ఫోన్ చేస్తే రూరల్ ఎస్ఐతో మాట్లాడుతున్నా అని చెప్పాడు. నాకు నెలల వయసు పాప ఉంది. దాని నోటి వెంట ఇంకా నాన్న అక్షరాలు పలకకుండానే పొట్టన పెట్టుకున్నారు. కన్నతండ్రే నాకింత అన్యాయం చేశాడు బోరున విలపిస్తుంది. నా భర్తను చావుకు కారణమైన వారందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తుంది.

**భువనగిరి, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** సంచలనం రేపుతున్న రామకృష్ణ మర్డర్ కేసుకు సంబంధించిన భువనగిరి ఏసీపీ వెంకట్‌రెడ్డి సంచలన విషయాలు బయట పెట్టారు. తెలంగాణలో సంచలనం రేపుతున్న రామకృష్ణ పరువు హత్య కేసులో 10 మందిని అరెస్ట్ చేసినట్లు భువనగిరి ఏసీపీ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ హత్యలో లతీఫ్‌తో పాటు అతడి భార్య, మరో ఇద్దరు మహిళల పాత్ర ఉన్నట్లు గుర్తించా నమన్నారు. భార్గవి తన ఇష్టానికి వ్యతిరేకంగా కులాంతర వివాహం చేసుకుందన్న కక్షతో ఆమె తండ్రి వెంకటేష్ ఈ దారుణానికి పాల్పడినట్లు తేలిందన్నారు. వెంకటేష్‌తో పాటు నిందితులు అందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. లతీఫ్ గ్యాంగ్‌కు భార్గవి తండ్రి రూ.10 లక్షల సుపారీ ఇచ్చి అల్లుడు రామకృష్ణను హత్య చేయించినట్లు తమ విచారణలో తేలిందన్నారు. భూమి చూపించాలంటూ రామకృష్ణను జిమ్మాపూర్ సర్పంచ్ భర్త అమృతరావు ద్వారా నిందితులు బయటికి రప్పించారు. అమృతరావు ముందే అతడిని తీవ్రంగా కొట్టారు. ఈ ఘటనకు ఆయనే ప్రధాన సాక్షి. లతీఫ్, లతీఫ్ భార్య దివ్య, మహేష్, మహ్మద్ అప్సర్ అనే నిందితులను సిద్దిపేటలో అదుపులోకి తీసుకున్నాం. ఈ ఘటనలో మొత్తం 11 మంది పాలు పంచుకున్నారు. రామకృష్ణను హత్య చేసేందుకు లతీఫ్ రూ.10లక్షలకు బేరం కుదుర్చుకున్నాడు. భార్గవి తండ్రి వెంకటేష్ అడ్వాన్స్‌గా రూ.6లక్షలు ఇచ్చాడు. శనివారం మధ్యాహ్నం రామకృష్ణను గుండాలకు తీసుకెళ్లిన నిందితులు తీవ్రంగా కొట్టి చంపేశారు. అక్కడి నుంచి కుకునూరు మండలం లకుడారం ప్రాంతానికి టాటా బోల్ట్ వాహనంలో మృతదేహాన్ని తరలించి పూడ్చిపెట్టారు. ఈ హత్యకు కులాంతర వివాహమే కారణమని తేలింది. సుపారీ గ్యాంగ్‌లో లతీఫ్ భార్యతో పాటు మరో ఇద్దరు మహిళలు ఉన్నారు. లతీఫ్ స్వస్థలం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు కాగా.. అతడి భార్య స్వస్థలం సిద్దిపేట జిల్లా. ఈ హత్య ప్లాన్‌కు బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌లో హెూంగార్డుగా పనిచేస్తున్న యాదగిరి కీలక పాత్ర పోషించినట్లు విచారణలో తేలింది. హత్యలో భార్గవి మేనమామ తుర్కపల్లికి చెందిన యాకయ్య కూడా కీలక పాత్ర వహించాడు. రామకృష్ణ హత్య కోసం మూడు నెలలుగా లతీఫ్ గ్యాంగ్ రెక్కీ నిర్వహించింది. రామకృష్ణ నివసిస్తున్న భువనగిరి కిసాన్ నగర్ పరిసరాల్లో ఈ గ్యాంగ్ పలుసార్లు సంచరించింది. రామకృష్ణ ఇంటి సమీపంలో ఉన్న కిరాణ షాపు, స్థానికులకు బంధువులుగా పరిచయం చేసుకున్నారు. మూడు నెలలుగా రెక్కీ నిర్వహిస్తూ పక్కా పథకం ప్రకారం రామకృష్ణను హత్య చేశారు. ఆస్తిలో వాటా కావాలని.. కోర్టుకెళ్తానని వెంకటేశ్వర్లుని రామకృష్ణ బెదిరించాడు.. హత్యకు ఇది కూడా ఒక కారణం' అని ఏసీపీ వెంకటరెడ్డి తెలిపారు.

### నేడు పోస్టుమార్టం, అంత్యక్రియలు



పరువు హత్యకు గురైన రామకృష్ణ మృతదేహానికి సోమవారం గజ్వేల్ ప్రభుత్వా సుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించనున్నారు. మృతదేహానికి వెలికితీసి ఆస్పత్రికి తరలించేటప్పటికీ సమయం మించిపోవడంతో పోస్టుమార్టం నిర్వహించడం కుదరలేదని పోలీసులు తెలిపారు. దీంతో నేడు ఉదయం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అప్పగి స్తామన్నారు. సోమవారం యాదాద్రి జిల్లా వలిగొండ మండలం లింగరాజుపల్లిలో అంత్యక్రియలు జరిగే అవకాశం ఉంది.

## ఇది కులదురహంకార హత్య

- రామకృష్ణ కులదురహంకార హత్య కారకులను కఠినంగా శిక్షించాలి
- భార్గవి కుటుంబానికి 25లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలి
- కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజు పల్లి కి చెందిన రామకృష్ణ ను 10లక్షల సుఫారీ ఇచ్చి అత్యంత కిరాతకంగా హత్య చేసి పాతి పెట్టిన యాదగిరి గుట్ట కు చెందిన వి ఆర్ ఓ వెంకటేష్ ను హత్య కు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేసింది ఈ మేరకు ఆదివారం కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు జాన్ వెస్లీ టి స్కైలాబ్ బాబు లు ఈ కులదురహంకార హత్య ను తీవ్రంగా ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు వారు మాట్లాడుతూ రామకృష్ణ గౌడ్ గతములో యాదగిరిగుట్ట లో పోలీస్ హెూమ్ గార్డ్ ఉంటున్న సందర్భం లో అక్కడే భార్గవి అనే యువతి తో పరిచయం ఏర్పడి వివాహం చేసుకొని జీవనం సాగిస్తున్నారని ,గుప్తా నిధుల తవ్వకాల సందర్భంగా విధి నిర్వహణ లో నిర్లక్ష్యం పేరిట ఉద్యోగం నుండి సస్పెండ్ కాబడి ప్రస్తుతం రియల్ ఎస్టేట్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడని వారికి ఒక పాప కూడా ఉందని గత మూడేళ్ళుగా వారి కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నప్పటికీ భార్గవి తండ్రి కక్ష్య సాధింపుతో స్థానిక రౌడీ షీటర్ కు 10లక్షల రూపాయలు ఇచ్చి ,రియల్ ఎస్టేట్ చూపించమని మహిళలను ముందు పెట్టి సిద్దిపేట జిల్లా కొండపాక మండలం లకుడారం వద్ద కిరాతకంగా హత్య చేయడమే కాక మట్టిలో పాతి పెట్టారని చెప్పారు గతములో మిర్యాలగూడలో జరిగిన మారుతిరావు ప్రణయ్ ని హత్య చేసిన మాదిరిగానే ఉందని చెప్పారు వి ఆర్ ఓ గా ఉన్న వెంకటేష్ తో పాటు హత్యలో పాల్గొన్న అందరిని కఠినంగా శిక్షించాలని, భర్త ను కోల్పోయిన భార్గవి కి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, చాలా చిన్న పాప ఆమె చదువు మొత్తం ఖర్చు ప్రభుత్వం భరించాలని, భార్గవి కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది లేనట్లయితే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించింది. ఈ కులదురహంకార హత్యను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కెవిపిఎస్ విజ్ఞప్తి చేసింది.

- టి స్కైలాబ్ బాబు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
కెవిపిఎస్ తెలంగాణ

## మైనారిటీ నిరుద్యోగులకు శుభవార్త

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (అక్షర వెలుగు):** తెలంగాణలో గ్రూప్ 1, 2, 3, 4 ఉద్యోగాలు కోసం మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ తరగతులు నిర్వహించనున్నారు. అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి మహ్మద్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో మొత్తం 90 రోజుల పాటు కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మే మొదటి వారంలో కోచింగ్ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రూప్ 1, 2, 3 అభ్యర్థులకు ఉమ్మడిగా, గ్రూప్ 4 అభ్యర్థులకు విడిగా తరగతులు నిర్వహిస్తారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఏప్రిల్ 18వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి ఏప్రిల్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు.

చిరునామా: ఆఫీస్ ఆఫ్ ది డిస్ట్రిక్ మైనారిటీస్ వెల్ఫేర్ ఆఫీసర్, హైదరాబాద్ 606, 6వ ఫ్లోర్, హజ్జీ హౌస్, ఆపోజిట్ పబ్లిక గార్డెన్, నాంపల్లి, హైదరాబాద్.



## వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు



**దోమ, ఏప్రిల్ 17 (అక్షర వెలుగు):** దోమ మండల పరిధిలోని తిమ్మయిపల్లి గ్రామంలో తెలంగాణా ప్రభుత్వం కోట్లు రూపాయలు వెచ్చించి ప్రవేశ పెట్టిన మిషన్ భగీరథ నీరు, లైన్ మెన్ నిర్వాహకం కారణంగా నీరు వృథాగా పోతుంది. ఓ పక్క అధికారులు నీరును వృథా చేయకుండా చర్యలు తీసుకుంటుంటే మరోపక్క లైన్ మెన్ నిరక్ష్యం వల్ల గంటల కొద్ది నీరు వృథాగా పోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీరు వృథా పోకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సంపాదకీయం

### నిరుద్యోగ భారతం...మోడీ భిక్ష!

దేశంలో నిరుద్యోగం 45 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఎనిమిదేళ్ల పదవీ కాలంలో చేతగాని నిర్ణయాలు తీసుకుని దేశప్రజలను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించు కోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తుడుముకోవడం బిజెపికి అలవాటుగా మారింది. సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఎందుకంటే విలువలు కలిగిన నేతలను పార్టీలో దూరంగా పెట్టారు. కనీసం వారికి మర్యాద ఇచ్చి మాట్లాడే స్థితిలో కూడా లేరు. అందుకే పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ ప్రజల ఉసురు పోసు కుంటున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. పెద్దనోట్ల రద్దు నిర్ణయం లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు పెద్దనోట్ల రద్దు వల్ల కలిగిన విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోలేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యయసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. పాలనలో కొత్త ఒరవడి తీసుకుని వచ్చి,ప్రజలకు ఆసరాగా అండగా, దేశానికి మంచి చేసేలా చేస్తారని మోడీని నమ్మిన ప్రజలు నిజంగానే మోసపోయారనడంలో ఏ మాత్రం సందేహం లేదు. దీనిపై బిజెపి పెద్దలు ఆత్మవిమర్శ చేసుకుంటే పార్టీకి, దేశానికి మంచిది. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. పెద్దనోట్లను రద్దు చేస్తూ 2016 నవంబరులో కేంద్ర సర్కారు నిర్ణయం తీసుకున్న తర్వాత అవి ఎలా సన్నగిల్లాయో తెలిపినా పట్టించు కోవడం లేదు. తీవ్రమైన ఉపాధి లేమి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీస్తుందన్నది చాలామంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. స్వతంత్ర సంస్థల నోరుకట్టేసి, ప్రభుత్వ సంస్థల నివేదికలను దాచేసి, పెద్దనోట్ల రద్దు నిర్ణయంతో ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారనుకోవడం అవివేకం. పెద్దనోట్ల రద్దు కారణం గానే ఈ దేశంలోని యువతీయువకులకు కొత్త ఇల్లు చవుకగా సమకూరు తున్నదని మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో గొప్పలకు పోయారు. కానీ, ఈ నిర్ణయం నల్లధనాన్ని తవ్వితీయ దమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. అప్పట్లో ఆయన నోట అభివృద్ధి మాట తప్ప రామమందిరం ఊసు వినపడలేదు. తన అపసవ్య, అర్థంలేని నిర్ణయాలతో ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారు. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతు ల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతు న్నారు. గత 45 ఏళ్ళ కాలంలో ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ ఓ క్రూరమైన జోక్‌గా మిగిలిపోయింది.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్17(అక్షర వెలుగు):** పినపాక మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు జలగం రాములు సతీమణి జలగం రాములమ్మ (60) సంవత్సరాలు ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో దశదినకర్మ లకు హాజరై మృతురాలి చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబానికి పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, ఏప్రిల్ 17 (అక్షర వెలుగు):** గోవిందారావుపేట మండలం లోని ఎల్బి నగర్ గ్రామానికి చెందిన కబ్బాక జగన్నాథరావు గారు ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్నీ పరామర్శించి అయన దశ దిన కర్మకు హాజరై అయన చిత్ర పటం వద్ద నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క అదే విధంగా బోళ్లే పల్లి గ్రామానికి చెందిన బిజ్జ కృష్ణ మరియు శిల్ప ఇటీవలే ప్రమాదం లో గాయపడగా వారిని పరామర్శించి న సీతక్క ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్సం కన్నయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత క్రాంతి కుమార్ గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లు కుమార్ సమ్మాలు జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 17 (అక్షర వెలుగు)** పినపాక మండల వ్యాప్తంగా వివిధ చర్చిలలో ఈస్టర్ పండుగ ను క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వ హించారు. లోకంలోని పాపుల కొరకు ఏసుక్రీస్తు సిలువ పై రక్తాన్ని చిందించారని, తిరిగి మూడవ రోజున ఏసుప్రభు వారు లేవడాన్ని పునరుత్థానం గా క్రైస్తవ సోదరులు భావించి భక్తి శ్రద్ధలతో ఈస్టర్ పండుగను జరుపుకున్నారు . సిలువ వేయబడిన మూడవ రోజున ఏసుప్రభు వారు తిరిగి లేచినట్లు గానే ఆయన రెండవ రాకడలో క్రీస్తు లో మరణించిన తమ కుటుంబ సభ్యులు కూడా లేస్తారు అనే నమ్మకంతో తెల్లవారు జామునే వారి సమాధులను సందర్శించి పూలతో అలంకరించన సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చర్చి లో జరిగే ప్రత్యేక ప్రార్థన లో పాల్గొని ఒకరినొకరు ఈస్టర్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ప్రేమ విందులో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు,ఏప్రిల్ 17 (అక్షర వెలుగు):** మునుగోడు మండలం, పలివెల గ్రామంలో వెంకటరమణ ఫంక్షన్ హాల్‌లో తోలకొప్పుల నరేష్ హారిక వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, కోతులరం సర్పంచ్ సత్యనారాయణ, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నియంతృత్వ పోకడలతో రాష్ట్రాన్ని అగం చేసిన కెసిఆర్

- వరి అంటే ఉరి అని రైతులను మోసం చేసిన కేంద్ర రాష్ట ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలి
- పోడు భూములకు పట్టాలు ఇచ్చే వరకు పోరాటం ఆపేది లేదు
- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు ఆదరించాలి
- మచ్చాపూర్ గ్రామములో జరిగిన గ్రామ గ్రామాన కాంగ్రెస్ ఇంటింటికి సీతక్క
- ములుగు ఎమ్మెల్యే సీతక్క గారికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**ములుగు, ఏప్రిల్ 17 (అక్షర వెలుగు):** గోవిందారావుపేట మండల కేంద్రంలోని మచ్చాపూర్ బుస్సాపూర్ గ్రామాలలో జరిగిన గ్రామ గ్రామాన కాంగ్రెస్ ఇంటింటికి సీతక్క కార్యక్రమం లో భాగంగా కార్యకర్తల తో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన కెసిఆర్ పేద ప్రజలకు నిరుద్యోగులకు రైతులకు చేసింది ఏమి లేదని ముఖ్య మంత్రి కెసిఆర్ గారి నియంతృత్వ పోకడలతో దనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుంది అని అన్నారు గడిచిన 8 యేండ్ల కెసిఆర్ పాలనలో ముఖ్య మంత్రి కెసిఆర్ గారు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చ లేదని దళితులకు మూడెకరాల భూమి పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు పోడు భూములకు పట్టాలు ఏక కాలంలో రైతు రుణమాఫీ లాంటి హామీలు ఇచ్చి మోసం చేసినారు కాంగ్రెస్ అధికారం లో ఉన్నప్పుడు జాతీయ ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చి ప్రతి పేదవా డికి 100 రోజుల పని కల్పించిన ఘనత శ్రీమతి సోనియా గాంధీ గారికే దక్కుతుంది తెలంగాణ ఇచ్చిన పార్టీ నీ ప్రజలు ఆదరించాలి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయం అని కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటనని సీతక్క గారు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్ ఫిషర్ మేన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు రసూపుత్ సీతారాంనాయక్ సహకార సంఘం చైర్మన్ పాన్నాలా ఎల్లారెడ్డి మాజీ ఎంపీపీ కనతల నాగేందర్ (బుజ్జి) ఎంపీటీసీలు చాపల ఉమాదేవి గుండ బోయిన నాగలక్ష్మి అనిల్ గోపిదాస్ ఏడుకొండలు పసర సర్పంచ్ ముద్దబోయిన రాము కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మరియు ఉప సర్పంచ్ తేళ్లహరి ప్రసాద్ బద్దం లింగా రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పేండెం శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత క్రాంతి కుమార్ మురు కుంట్లా నరేందర్ ఎస్సీ సెల్ ములుగు మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా రాజు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సుడి సత్తి రెడ్డి మాజీ ఎంపీటీసీ సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు సోమసాని నారాయణ స్వామి ఉపాధ్యక్షులు చాగంటి సదానందం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణచందర్ సీనియర్ నాయకులు పాలడుగు వెంకట కృష్ణ జంపాల చంద్ర శేఖర్ వాసంకన్నయ్య మల్లయ్య శశి రేఖ రాజేశ్వర్ రావు సంపత్ సాగర్ రాజు లక్ష్మయ్య వెంగాల పోషాలు మేడం రమణకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాసంఘాల ఖాతాల్లో అభయహస్తం డబ్బులు



- రాష్ట్రంలోనే అత్యధిక బ్యాంక్ లింకేజ్ లోన్లు పొందిన జిల్లా సంగారెడ్డి.
- 672 కోట్ల రూపాయలు ఇచ్చాం.
- తెరాస ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తోంది.
- 50 మహిళా గురుకుల కలశాలలు ఏర్పటు చేశాం.
- గతంలో పేదల ఇంట్లో పెళ్లి జరిగితే ప్రభుత్వం నుంచి.. సాయం ఉండకపోయేది.
- కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మీ పథకం తెచ్చాం.
- ప్రభుత్వ ఆసుపత్రిలో మౌళిక వసతులు పెంచాం.
- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసుకుంటే కేసీఆర్ కిట్ ఇస్తున్నాం.
- ప్రపంచ వ్యాప్తంగా కేవలం 20 శాతమే ఆపరేషన్ ద్వారా ప్రసవాలు జరుగుతున్నాయి.
- మన రాష్ట్రంలో మాత్రం 60 శాతం ఆపరేషన్లు జరుగుతున్నాయి.
- రాష్ట్రంలో పుట్టిన శిశువులకు కేవలం 34 శాతం మంది మాత్రమే గంటలోపు తల్లి పాలు తాగుతున్నారు.
- ఆపరేషన్ ద్వారా ప్రసవం చెయ్యాలని వైద్యుల మీద వత్తిడి తేవద్దు.
- త్వరలో 10లక్షల మందికి కొత్తగా పెన్షన్ ఇవ్వబోతున్నాం.
- ఇప్పటికే 30లక్షల మందికి ఇస్తున్నాం.
- 60 సంవత్సరాల్లో ఏ ప్రభుత్వం చెయ్యని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఈ 6 సంవత్సరాల్లో చేసి చూపించాం.
- కేసీఆర్ పాలన చూసి ఓర్వలేక ప్రతిపక్షలు యాత్రలు పేరుతో ప్రభుత్వాన్ని తిడుతున్నారు.
- భాజపా పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా తెలంగాణలో అమలవుతున్న స్థాయిలో సంక్షేమ పథకాలు లేవు.
- పక్కనే ఉన్న కర్ణాటకలో 2వేల పెన్షన్ లేదు, 24 గంటల కరెంట్ లేదు.
- 46662 కోట్ల రూపాయలు ఆసరా పెన్షన్ల కింద పంపిణీ చేశాం.
- వంద అబద్ధాలు ఆడైన పెళ్లి చెయ్యలన్నారు.
- భాజపా మాత్రం వంద అబద్ధాలు ఆడైన అధికారంలోకి రావాలని చూస్తున్నారు.
- భాజపా అధికారంలో వచ్చిన తర్వాత 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను 1000చేశారు.
- తెరాస ప్రభుత్వం పంచుతుంటే.. భాజపా ప్రభుత్వం పెంచుతుంది.
- భాజపాను గద్దె దించితేనే గ్యాస్, పెట్రోల్, డీజల్ ధరలు తగ్గుతాయి.
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భాజపాకు గట్టి బుద్ధి చెప్పాలి.

ఆదివారం రాష్ట్రంలో మొదటి సారి అభయహస్తం డబ్బులు వాపస్ ఇవ్వడం కార్యక్రమాన్ని ఇక్కడ జరుపుకోవడం సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేశారు. ముఖ్యంగా మహిళా అభివృద్ధి కోసం అనేక సంక్షేమ చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వంలో మంత్రిగా ఉండటం నా అదృష్టం. ఇక్కడ అమలవుతున్న కేసిఅర్ కిట్లు, కల్యాణ లక్ష్మి, ఆసరా పథకాలు దేశంలో ఎక్కడా అమలుకావడం లేదు అని మంత్రి హరిష్‌రావు అన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com